విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 26, జూన్ 2023

ప్రభుత్వ పాఠశాలల్లో వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత

ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న

విశాలాంధ్ర - నంద్యాల : ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తుందని ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న పేర్కొన్నారు. ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యాలయంలో ఎస్టీయు ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు ఆజం బేగ్ అధ్యక్షతన జరుగినది. ఈ సమావేశంలో ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల సంఖ్య 21-60 వరకు ఇద్దరు ఉపాధ్యాయులు ఆపై ప్రతి 30 మందికి ఒకరు చొప్పున పెంచుతూ 150 విద్యార్థులు ఉంటే అదనంగా పిఎస్ హెచ్‌ఎం పోస్ట్ ఇవ్వాలి కానీ ప్రస్తుత బదిలీలలో ప్రమోషన్ల పేరుతో ఉపాధ్యాయుల పోస్టులు రద్దుచేసి ఉన్న అరకొర పోస్టులను బ్లాక్ చేయడంతో ఒక్కొక్క జిల్లాలో దాదాపు 100 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కనుక నేటి భావిభారత పౌరులకు కావలసింది సంకేమ పథకాలు కాదని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని ద్వారా నాణ్యమైన విద్య అని ప్రభుత్వం గుర్తించాలని, బదిలీలలో అన్ని పోస్టులు చూపించకపోవడంతో చాలా మంది ఉపాధ్యాయులు

సుదూర ప్రాంతాలకు వెళ్ళితే, ఎంటిఎస్ వారికి మాత్రమే దగ్గరి స్థానాలను చూపించడం బాధాకరమైన విషయమన్నారు. జిల్లా అధ్యక్షులు అజాంబేగ్, ప్రధాన కార్యదర్శి మౌలాలి మాట్లాడుతూ ప్రమోషన్ల కారణంగా ఉపాధ్యాయుల జూన్ నెల జీతాలు ఆలస్యం కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జీతాలు ఆలస్యమయితే ఉద్యోగుల రుణాల చెల్లింపులలో ఆటంకాలు ఎదురై ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. ఈ కార్యక్రంలో ఉపాధ్యాయులు రహీం, బలరాముదు, నాగమల్లేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు తైక్వాండోలో రాణించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విద్యార్థులు చదువుతోపాటు తైక్వాండోలో కూడా రాణించాలని డాక్టర్ రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రజ్ఞ జూనియర్ కాలేజీలో కర్నూలు జిల్లా తైక్వాండో పోటీలను డాక్టర్ రాంగోపాల్ రెడ్డి ప్రారంభించారు. తైక్వాండో పోటీలకు విచ్చేసిన 300 మంది విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరు చదువుతోపాటు తైక్వాండోలో రాణించాలని తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులకు క్రీడల్లో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి క్రీడల్లో సాధన చేయించాలన్నారు. రాష్ట్ర తైక్వాండో కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో తైక్వాండో క్రీడలలో 30 సంవత్సరాల నుంచి విద్యార్థిని విద్యార్థులు సాధన చేస్తున్నారనీ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సర్దార్ ఖాన్, బిలాల్ భాష, సురేంద్ర, షేక్ ఇబ్రహీం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాగన్న పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని తుడిచేర్ల గ్రామం

నుండి పారుమాంచాల గ్రామం వరకు రోడ్డు గుంతలమయంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉందని తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేని పక్షంలో పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు హెచ్చరించారు.ఆదివారం తుడిచేర్ల గ్రామ బస్టాండ్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని సంతకాల సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు మాట్లాడుతూ తుడిచర్ల నుండి పారమంచల గ్రామం వరకు 7 కిలోమీటర్ల పరిధిలో రోడ్డు గత పది సంవత్సరాల నుండి వేయకపోవడంతో గుంతలమయం గా మారిందని గుంతల మాయంతో వర్షం వస్తే ఎక్కడ గుంతలు ఉన్నాయో ఎక్కడ కిందపడతామో తెలియని అయోమయ పరిస్థితిలో ప్రజలు, రైతులు,ప్రయాణం చేస్తున్నారని ప్రమాదాలకు నిలయంగా ఈ రోడ్డు మారింది అన్నారు.పాలకులు రాజకీయ కొమ్ములాటలతో సమయపాలన చేస్తున్నారు తప్ప రోడ్డు వేయించుకోవడంలో అధికారులు విఫలం చెందారన్నారు. తక్షణమే తుడిచెర్ల రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిపిఐ పార్టీ సిద్ధపడుతుందని పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నరసింహ, మహమ్మద్,ఆటో యూనియన్ నాయకులు జనార్దన్,మధు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై

స్కూల్ 1996- 1997, విద్యా సంవత్సరం లోని 10 వ తరగతి పూర్వ విద్యార్తులు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు ఘన సన్మానం చేశారు. శిరివెళ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి పూర్వపు విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో అలనాటి తీపి గుర్తులను జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ విద్యాబుద్దులు నేర్పి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఉపాధ్యాయులను పట్టు శాలువాలు కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు సుమారు 40 వేల రూపాయల విలువ చేసే ఇన్వర్టర్ ను పాఠశాలకు పూర్వ విద్యార్థులు విరాళం చేశారు. అలాగే పాఠశాల యొక్క ప్రధాన గేటు మరమ్మతుల కోసం 5 వేల రూపాయల నగదును సైతం అందజేశారు.విద్యార్థులుగా విద్యాబుద్ధులు నేర్చుకుని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదిగిన పూర్వ విద్యార్థులను సైతం గురువులు అభినందించారు.60 మంది పూర్వ విద్యార్థుల తో పాటు ఎన్ఎండి ఇబ్రహీం, మహబూబ్బాషా, వివేకానంద, రమణ గౌడ్, బి ఎస్ ప్రసాద్,అబ్దుల్ అజీత్, అబ్దుల్ రబ్,మురళి, నాగేశ్వరరావు, గురువులు పాల్గొన్నారు.

కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర -డోన్ : గీతా యోగాసన సభ్యులు కురవ శ్రీనివాసులు కుటుంబానికి గీతా యోగసన సంఘం ఆర్థిక సాయం అందించింది.వెల్దుర్తి మండలం గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన కురువ శ్రీనివాసులు ఎలక్ట్రికల్ పనిచేస్తూ డోన్ పట్టణంలో నివాసం ఉంటున్నాడు.అదేవిధంగా గీతా యోగా సంఘం సభ్యుడిగా ఉంటూ సంఘం చేపట్టే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు. అయితే విద్యుత్ పని చేస్తూ ప్రమాదానికి గురై కోలుకోలేక ఆసుపత్రిలో మృతి చెందాడు. శ్రీనివాసుల కుటుంబం పేద కుటుంబం కావడంతో కూతురు, కుమారుడు చదువు నిమిత్తం సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 50 వేల రూపాయలు అందించారు. కూతురు స్వప్న, కుమారుడు షణ్ముఖ చదువులకు శ్రీ వెంకటేశ్వర కాలేజీలో ఎలాంటి ఫీజు లేకుండా అందిస్తామని కళాశాల యాజమాన్యం వెల్లడించింది. ఈ సందర్భంగా గీతా యోగసన సంఘం గురువు రాం పుల్లయ్య మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఆ కుటుంబానికి గీతా యువసేన సంఘం ఎప్పటికీ అండగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గీతా యోగసన సంఘం సభ్యులు మాకంబాలు, శ్రీరాములు, రంగస్వామి,సంగాల సాయిబాబా,బాబు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి రూ.18.46 లక్షలు

విశాలాంధ్ర - ఉయ్యాలవాద : మండలంలో నాడు నేడు మొదటి విడుదల ఎంపికైన పాఠశాలల్లో అత్యవసరమైన మౌలిక వసతుల నిమిత్తం ప్రభుత్వం రూ. 18.46 లక్షలు నిధులు మంజూరు చేసినట్టు ఏ ఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు ఆదివారం ఆయన మాట్లాడుతూ వంటగది, మంచినీటి కోసం ఉయ్యాలవాడ మోడల్ స్కూలుకు రూ.8.30 లక్షలు, పుచ్చకాయలపల్లె కస్తూరి బాలికల పాఠశాలకు రూ. 3.97 లక్షలు, అల్లూరు ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.4.16 లక్షలు, విద్యార్థులకు కావాల్సిన టేబుల్లు, ఉపాధ్యాయులకు కావాల్సిన ఫర్నిచర్ కోసం ఉయ్యాలవాడ ప్రాథమిక రెగ్యులర్ పాఠశాలకు రూ. 53 వేలు, హరివరం, కాకరవాడ ప్రాథమిక పాఠశాలలకు ఒక్కొక్క పాఠశాలకు రూ. 28 వేలు, ఇంజేడు ప్రాథమిక పాఠశాలకు రూ.53 వేలు, పెద్ద ఇమ్మనూరు ప్రాథమికోన్నత పాఠశాలకు రూ. 41 వేలు నిధులు మంజూరైనట్టు ఏఈ స్పష్టం చేశారు.

ఎంపీపీ పరామర్శ

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణ 3 వ ఎంపీటీసీ వెంకటలక్ష్మి భర్త వైసీపీ నాయకుడు యల్లంపల్లె రవికిరణ్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. హైదరాబాదులో లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మండలాధ్యక్షుడు రామిశెట్టి వీరభద్రుడు ఆదివారం చాగలమర్రి పట్టణంలోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు,తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య,తొమ్మండ్రు నాగేంద్ర,బచ్చు సుబ్రమాణ్యం,ఐడియా బాబు,రంగయ్య,జాలయ్యలు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం జరిగిన సన్నాహక సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సన్నాహక సమావేశం నంద్యాల రామకృష డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వ రావు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవాని, రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజ నేయులు,రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి.రామకృష్ణరెడ్డి, నంద్యాల మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా,నెరవాటి హాస్పిటల్ గైనకాలజీ డాక్టర్ అరుణకుమారి,మహిళా ఉద్యమ నాయకు రాలు గౌరు యాదవ్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆజంబెగ్, మౌలాలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ నంద్యాలలో మహాసభలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళా సమాఖ్య పార్టీలకతీతంగా పనిచేస్తుంద న్నారు. ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపుతూ మహిళల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండేలా చూడాలన్నారు. ప్రపంచంలో ఎందరో మహిళలు రాణించారని, ఇందిరా గాంధీ ప్రధానిగా ప్రపంచంలోనే పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలతో సదస్సులు ఏర్పాటు చేయాలని, మహిళా అధికారులను వాటికి ఆహ్వానించాలని ఆయన కోరారు. రానున్న రోజుల్లో ఆచరణాత్మకమైన నిర్ణయాలను తీసుకునే విధంగా మహాసభలు ఉంటాయన్నారు. జాతీయస్థాయిలో మహిళా ప్రముఖులు, ఉద్యమకారులు, మేధావులను ఆహ్వానించి చరిత్రలో నిలిచిపోయేలా మహాసభలను తీర్చిదిద్దాలన్నారు.

దుర్గాభవాని, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న అనుభవం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యకు ఉందని, మహిళలకు ఇంటా బయటా రక్షణ కావాలని, మహిళలు స్వేచ్ఛగా జీవించాలని, మహిళలకు విద్యా ఉపాధి, సమాన అవకాశాలు కావాలని పోరాడిన సంఘం, అలాగే హిందూ వారసత్వ

చట్టం, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, మహిళలకు కనీస సదుపాయాల కల్పన, క్రష్ సెంటర్ల ఏర్పాటు, మహిళలకు ప్రసూతి సెలవులు, సంఘటిత, అసంఘటిత రంగాల్లో మహిళలకు వసతులు, బాలికల విద్యను ప్రోత్సహించడం,బాలికలకు నిర్బంధ విద్య, మహిళలకు సమాన పనికి సమాన వేతనం, తదితర పోరాటాలు చేసి సాధించుకున్న ఘనత ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యదన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు..ఢిల్లీలో మహిళా రెజ్లర్లు గత కొంతకాలంగా తమపై లైంగిక వేధింపులు జరిగాయని ధర్నాలు, నిరసనలు తెలుపుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకే నిరసనలు చేయడం జరిగిందన్నారు. మహిళా సంక్షేమం, సాధికారికత ధ్యేయంగా రాష్ట్ర మహాసభలు ఉంటాయని, భవిష్యత్తులో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు వేగవంతంగా చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామన్నారు. పురుషులతో పాటు మహిళలకు సమానంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

మాబున్నిసా, చైర్ పర్సన్

నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా మాట్లాడుతూ మహిళలకు మేమున్నామని భరోసా కల్పిస్తే ప్రతి రంగంలో మహిళలు రాణిస్తారని, గతంలో మహిళలపై ఎన్నో ఆంక్షలు, కట్టుబాట్లు ఉండేవని, నేడు కొంతవరకు అవి తొలగాయన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. రిజర్వేషన్ల ద్వారానే తనకు నంద్యాలలో మొట్టమొదటిసారిగా మైనార్టీ మహిళకు చైర్పర్సన్ పదవి దక్కిందన్నారు. మహిళల సాధికారికతకు తనవంతు కృషి చేస్తానన్నారు.మహిళల హక్కులను కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహిళలకు అండగా ఉంటున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

కె.రామాంజనేయులు చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గీతా ముఖర్జీ నేతృత్వంలో ప్రభుత్వానికి సూచనలు చేసేందుకు కమిటీని నియమించందని ఆయన వివరించారు ఉమ్మడి రాష్ట్రంలో, అలాగే జాతీయ ప్రధాన కార్యదర్శిగా

గుజ్జుల సరళ పనిచేసిందని, తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా మల్లు స్వరాజ్యం, సుశీలదేవి తదితర మహిళలు పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. కృష్ణా జిల్లాలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆవిర్భవించిందని, మహిళ కార్యదర్శిగా చంద్ర సావిత్రిదేవి, రాష్ట్ర నాయకురాలు చంద్ర రాజకుమారి పనిచేశారని, సారా వ్యతిరేక పోరాటంలో కూడా వారు కీలకపాత్ర పోషించారన్నారు. ఇంత ఘనచరిత, సుదీర్ఘ పోరాటాలు కలిగిన మహిళా సమాఖ్య నంద్యాలలో రాష్ట్ర సమావేశాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ రాజకీయాల్లో రాష్ట్రపతి, ప్రధానిని అందించిన చరిత్ర నంద్యాలకుందని అటువంటి నంద్యాలలో జరుగుతున్న మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

డాక్టర్ రామకృష్ణారెడ్డి, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత



రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో స్త్రీలను గౌరవించే సాంప్రదాయం ఉందన్నారు.విదేశాల నుంచి వచ్చిన మార్గరెట్ సిస్టర్ నివేదితగా మారి కలకత్తా నగరంలో మహిళలకు విద్యను అందించిందన్నారు. అమ్మాయిలు విద్యలో అబ్బాయిల కంటే బాగా రాణిస్తారని, విద్యలోనే కాకుండా క్రీడారంగంలో కూడా మహిళలు ముందున్నారని, నంద్యాల నుండి షటిల్ టోర్నమెంట్లో తమ కళాశాలకు చెందిన అమ్మాయి చైనాలో అంతర్జాతీయ టోర్నమెంట్ ఆడుతుందని తెలిపారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ ఆగస్టులో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని, వీటికి అధ్యక్షులను,

పాట్రన్స్, చీఫ్ పాట్రన్స్ తదితర పేర్లను ప్రకటించారు. ఈ సమావేశంలో గైనకాలజీ డాక్టర్ అరుణ, తెలుగు మహిళ అధ్యక్షురాలు గౌరి యాదవ్, ఎస్టియు నాయకులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకన్న, రాధాకృష్ణ, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సిపిఐ నాయకులు సుబ్బరాయుడు, సోమన్న, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు రామసుబ్బయ్య, ఏఐఎస్ఎఫ్, వైఎఫ్ జిల్లా కార్యదర్శులు ధనుంజయుడు, నాగరాముడు, సహాయ కార్యదర్శి సురేష్ తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళలు, మహిళా సమాఖ్య నాయకురాళ్లు, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రౌడీ షీటర్ల పై ప్రత్యేక దృష్టి ఉంచండి

విశాలాంధ్ర - నంద్యాల : రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి ఉంచండని, పోక్సో కేసులలో శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను సంపాదించండని కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. డిఐజి సెంథిల్ కుమార్ కర్నూలు, నంద్యాల జిల్లా ఎస్పీలు, జిల్లాలోని పోలీసు అదికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా రౌడీ షీటర్ ల గురించి, ఎన్డిపిఎస్ కేసులు వాటి దర్యాప్తు, పెండింగ్ కేసులు వాటి స్టేజ్, దర్యాప్తు గురించి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి స్టేషన్ పరిధిలో రౌడీషీటర్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, స్టేషన్ సిబ్బంది వారి పరిధిలోని పోలీస్ మాన్యువల్ ప్రకారం రౌడీ షీటర్స్ పైనిఘా ఉంచుతూ, క్రమం తప్పకుండా వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యకలాపాలను గూర్చి తెలుసుకుంటూ, వారి జీవన విదానం శైలిని గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అవసమైతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తెసుకొని పిడి యాక్ట్ ప్రయోగించాలన్నారు. పెండింగ్ లో ఉన్న వారెంట్ లను ఎగ్జిక్యూటివ్ చేయాలని తెలియజేశారు. పోక్సో కేసులలో శాస్త్రీయ, సాంకేతిక

ఆధారాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తద్వారా నిందితుడు కేసు నుంచి తప్పించుకోవడానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ సంబంధిత నేరాలలో రికవరీల మొదలగు వాటిపై ప్రత్యేక శ్రద్ధతో గ్రేవ్ కేసులలో పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి ముద్దాయిలకు తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, కేసులు వీగిపోకుండ చూస్తూ తద్వారా బాధితులకు న్యాయం చెయ్యాలని డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఆదేశించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకట రాముడు, స్పెషల్ బ్రాంచి డిఎస్పి జె.వి సంతోష్, సిఐ జయరాములు, ఎస్ఐ సూర్యమౌళి పాల్గొన్నారు.

షాదిఖానాను సొంత నిధులతో నిర్మిస్తా

విశాలాంధ్ర - బనగానపల్లి : యువగలం పాదయాత్రలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీ మేరకు షాది ఖానాను సొంత నిధులతో నిర్మించి పూర్తి చేస్తానని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం షాది ఖానాను స్వయంగా పరిశీలించి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 4-2-2019 కోటి రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయగా తాను 30 లక్షల రూపాయలు సొంత నిధులు ఎంపీడీవో కార్యాలయంలో డిపాజిట్ చేయడం జరిగిందని అనంతరం ప్రభుత్వం ఇంజనీర్ పరవేక్షణలో సాధిఖాన నిర్మాణం ప్రారంభించడం జరిగిందని నాలుగు నెలల కాలంలో దాదాపు 55 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు తమకు 25 లక్షలు రూపాయలు రావాల్సి ఉండగా ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయని వైసీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బనగానపల్లె పట్టణ ముస్లిం మైనార్టీలు ఎక్కువ శాతం బీసీ వెంట ఉన్నారని దురుద్దేశంతో పనులు నిలిపివేయడం జరిగిందని ముళ్లప దులు, కంప చెట్లు మొలిసి అధ్వానంగా ఉన్న షాది ఖానా చూసి విచారం వ్యక్తం చేశారు. అందువలన ఆదివారం నుంచి పనులు ప్రారంభించి తన

సొంత నిధులు 50 -70 వెచ్చించి నాణ్యతతో కూడిన షాది ఖాన్ 4-5 నెలలో పూర్తిచేసి ముస్లిం సోదరులకు అందిస్తానని పేర్కొన్నారు. బనగానపల్లె ఎమ్మెల్యే తాను షాది ఖానాకు 30 లక్షలు ఇచ్చిన డబ్బులు వెనక్కి తీసుకున్నట్లు ఆరోపణలు చేశారని దానిని నిరుపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని లేదంటే ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయకుండా విరమించుకుంటారని సవాలు విసరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దిన్, నంద్యాల జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, వార్డు మెంబర్ వెల్కమ్ అల్తాఫ్, అతరకలాం, రాయలసీమ సలాం,హాజీ ,హర్షద్, పిపి మురళీమోహన్ రెడ్డి ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : పేదల ఆర్థికాభివృద్దే వైసీపీ ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్



మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు.ఆదివారం చాగలమర్రి పట్టణంలోని 3,4 సచివాలయాల పరధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం కు విచ్చేసిన ఎమ్మెల్యే నాని కి వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబులాల్,ఎంపిపి వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి లు,కార్యకర్తలు,అభిమానులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల గురించి వివరించి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఉప సర్పంచ్ సోహెల్,వైస్ ఎంపీపీ రఫి,ఎంపీటీసీ సభ్యులు ఫయాజ్,లక్ష్మిరెడ్డి,మండల కోఆప్షన్ సభ్యుడు జిగ్గి గారి ఇబ్రహీం,ఆర్ఎస్ రమణ,మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,వైసిపి నాయకులు వెంకట రమణ,ఆర్ఎస్ రమణ,కొండయ్య,గేట్లమాబు,ఖాధర్‌బాష,మాబుసున్న,చక్రం బీడి షబ్బీర్,మన్సూర్,ఇజాజ్,అబ్దులా, శ్రీనివాస రెడ్డి, రమణారెడ్డి, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, ఎంపిడీఓ మహబూబ్‌దౌలా,ఏఓ రంగనేతాజి ఏఈలు కొండారెడ్డి,షాజహాన్, షఫివుల్లా,ఈఓఆర్‌డి సుదర్శనరావు,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణాలు పూర్తి

విశాలాంధ్ర - శిరివెళ్ళ : మండల పరిధిలోని కామినేని పల్లె గ్రా ఫీమంలో భూమి పూజ చేసిన 48 గంటల్లోనే సిసి రోడ్డు నిర్మాణాలను సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి పూర్తి చేయించారు. ఎస్సీ కాలనీ, దేవాలయం వద్ద 2 ఏరియాల్లో నిర్మించినటువంటి రహదారి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి గ్రామ ప్రజల నుండి మన్ననలు పొందారు.ఎస్సీ కాలనీలో ఐదు లక్షలు దేవాలయం వద్ద ఐదు లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణం వల్ల గ్రామంలో మౌలిక వసతుల సదుపాయంలో కామినేని పల్లె గ్రామం ప్రగతి పథంలో కొనసాగుతున్నదని సచివాలయ సెక్రటరీ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు సకాలంలో అందకపోయినా సొంత నిధులు ఖర్చు చేసి పనులు మాత్రం పూర్తి చేసి ప్రజలకుఅంకితం చేయడంలో మెరువ చిన్న నరసింహారెడ్డి వెనకడుగు వేయడం లేదని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ ని ప్రజలు కొనియాడారు.

ఉచిత కార్పొరేట్ వైద్య శిబిరం

విశాలాంధ్ర - నంద్యాల : గ్రామీణ ప్రాంత పేదల కోసమే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కార్పొరేట్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని నంద్యాల గురురాఘవేంద్ర బ్యాంకు కోచింగ్, విద్యా సంస్థల అధినేత చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి అన్నారు. సంజామల మండలం మంగంపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో ఉచిత మెగావైద్య శిభిరం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆద్వర్యంలో నిర్వహించారు.చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన 33వ ఉచిత వైద్య శిబిరంలో విజయవంతంగా ముగిసింది. శిబిరంలో పాల్గొన్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ పి.దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ నంద్యాల, కర్నూలు పట్టణానికి చెందిన అనుభవజ్ఞులైన డాక్టర్లతో వైద్య శిబిరంలో రోగులను ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నామని, వైద్య శిబిరానికి హాజరైన ప్రజలందరికీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత భోజనం ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ శిబిరంలో 1500 మంది రోగులు పాల్గొనగా ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రతి నెలా చివరి ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలు ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ కోవెలకుంట్ల, సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత



పాఠశాలలో 1983-84 సంవత్సరం లో 10వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ప్రముఖ వ్యాపారవేత్త రంగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనంలో వందమందికి పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారికి చదువు నేర్పిన గురువులందరిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు 40 సంవత్సరాల తర్వాత ఒక వేదికపై కలుసుకోవడం ఎంతో అభినందించదగ్గ విషయమని ప్రశంసించారు.తాము చదువు చెప్పిన బ్యాచ్ విద్యార్థి శ్రీనివాసులు నేడు మహబూబ్ నగర్ జిల్లా జడ్జిగా పనిచేస్తుండడంతో పాటు ఎందరో విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులుగా, డాక్టర్లుగా, వ్యాపారవేత్తలుగా మంచి మంచి స్థానాలలో ఉండడం ఎంతో గర్వకారణం అన్నారు.

నేడు వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాబార్డ్ నిధుల తో మంజూరైన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి వస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి మినరల్ వాటర్ ప్లాంటు మంజూరు కాగా, ఆ ప్లాంట్ ను పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం షెడ్డును నిర్మించడం జరిగింది అన్నారు. కావున అధికారులు , పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

జులై 10న కలెక్టరేట్ ముట్టడి చేస్తాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూల్ : టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలంటూ కలెక్టరేట్ ను ముట్టడిస్తామని సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని బంగారు పేట లో టిట్కోయిలను పంపిణీ చేయాలంటూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ గిడ్డమ్మ అధ్యక్షత వహించారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ టిడ్కో లబ్ధిదారులకు రాష్ట్రప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. కర్నూల్ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న జగన్నాథ్ గట్టుపై ఇంద్రమ్మ ఇల్లు 2014లో జగన్నాథ్ లో టిడ్కో గృహాలను 2009లో ప్రభుత్వం నిర్మించింది అన్నారు. ఆ గృహాలను తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు అక్కడ మంచినీరు రోడ్లు మురికి కాలువలు కరెంటు సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు దాదాపు 150 కోట్లు ఖర్చు చేసి కట్టించిన నిర్మాణాలు వృధాగా ఉన్నాయన్నారు జగనన్న కాలనీ ఇంటి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఐదు లక్షల రూపాయలు రుణం మంజూరు చేసి ఇసుక సిమెంటు ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో జూలై

10 వ తారీఖున పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగర నాయకులు శ్రీనివాసరావు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, నాయకులు ఆంజనేయులు శేఖర్, బాబ్జి , ప్రభుదాసు గిరి ,మహిళలు అంజనమ్మ, శివ, పార్వతి, చిన్నములు, లక్ష్మి, మధు ,రంగా, పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల : ప్రైవేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులను అరికట్టేందుకు తీసుకువచ్చిన ఫీజు రెగ్యులేషన్ కమిటీని పటిష్టంగా అమలు చేయాలని ,అధిక ఫీజులను అరికట్టేందుకు ఫీజుల పట్టికను నోటీసు బోర్డులో పెట్టాలని ఏఐఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షులు మునిస్వామి లు అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షులు మునిస్వామి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నట్టు చెప్పినప్పటికీ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టడంలో విఫలం చెందిందని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఎక్కడ కూడా జీవో నెంబర్ ఒకటి ని అమలు చేయడం లేదన్నారు. అధిక ఫీజులను అరికట్టేందుకు ప్రైవేట్ విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఫీజుల పట్టికను ఏ ఒక్క ప్రైవేటు యాజమాన్యం నోటీసు బోర్డులో పెట్టడం లేదన్నారు. కావున ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, అధిక ఫీజులు అరికట్టేందుకు ఫీజుల పట్టికను నోటీసు బోర్డులో పెట్టే విధంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రవికుమార్ ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ,వైసీపీలు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తోందని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు జే లలితమ్మ,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్పలు విమర్శించారు. ఆదివారం స్థానిక జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె అజయ్ బాబు అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జే లలితమ్మ, ఎస్ మునెప్పలు మాట్లాడుతూ కార్మికులు అశేష త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను పెట్టుబడుదారులు కనుకూలంగా మార్పు చేసి కార్మిక హక్కులను బీజేపీ హరించిందని వారు మండిపడ్డారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలైన విశాఖ ఉక్కు, బిఎస్ఎన్ఎల్, ఇండియన్ ఎయిర్లైన్స్, బొగ్గు గనులు,విమానాశ్రయాలు రైల్వేలు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టపెడుతున్నాయని,తక్షణమే ప్రైవేటీకరణ ఆపాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని,ఔట్సోర్సింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కేవలం పదివేల మందిని మాత్రమే రెగ్యులర్ చేస్తామని చెప్పడం బాధాకరమన్నారు.ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపు మేరకు విజయవాడలో జులై 7న కేంద్ర కార్మిక సంఘాల రాష్ట్ర సదస్సు,జులై 8, 9 తేదీల్లో ఒంగోలులో యువ మహిళ రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు, 10, 11వ తేదీల్లో విశాఖపట్నంలో యువ కార్మికుల రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణయ్య, జిల్లా నాయకులు ఓబి నాగరాజు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహాల మౌలిక సదుపాయాల కొరకు 150 కోట్లు కేటాయించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ఇందిరమ్మ గృహాల మౌలిక సదుపాయాల కొరకు 150 కోట్లు కేటాయించాలని ఇందిరమ్మ, టిడ్కో గృహాల సాధన సమితి కన్వీనర్ కే జగన్నాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం 17వ వార్డులోని హార్ట్ అండ్ బ్రెయిన్ హాస్పిటల్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఇందిరమ్మ, టిడ్కో గృహాల సాధన సమితి కన్వీనర్ కే జగన్నాథం, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శి సి మహేష్ లు పాల్గొన్నారు.2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జగన్నాథ్ జట్టులో ఇందిరమ్మ గృహాల నిర్మాణాలు ప్రారంభించిందన్నారు.ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పట్టించుకోలేదన్నారు. దాదాపుగా 14 సంవత్సరాలు పూర్తయిన జగన్నాథ గట్టులో ఇళ్ల నిర్మాణాలు,డ్రైనేజీ,రోడ్లు, కరెంటు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యారని తెలిపారు. 2014 లో కర్నూల్ నగరంలో టిడ్కో గృహాల కొరకు 10,400 మంది లబ్దిదారులను గుర్తించి,ఒక్కక్కరితో 500 /-మొదలు 25000, 50,000,75 వేల వరకు డిడి ల రూపంలో తీసుకున్న ప్రభుత్వం ఇంతవరకు వాటిని పూర్తి చేయకపోవడం బాధాకరమని అన్నారు. అలాగే పూర్తయిన ఇళ్లను కూడా ఇంతవరకు లబ్ధిదారులకు అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే నగర కార్యవర్గ సభ్యులు బిసన్న ఆధ్వర్యంలో 16 వార్డు నందలి స్వామి రెడ్డి నగర్ లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను కలుసుకొని సంతకల సేకరణ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో నగర సమితి సభ్యులు సి.కుమార్, బాబయ్య, వెంకటేష్, కృష్ణ, సురేష్, బీసమ్మ,సంజనలు పాల్గొన్నారు.

వయోవృద్ధులను ఆదరిద్దాం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: వృద్ధాశ్రమాలను సందర్శిస్తూ, వారి

యోగక్షేమాలు కనుక్కుంటూ, అండదండలుగా యువతరం ఉందన్న ధైర్యం ఇచ్చి, వయోవృద్ధులకు సమాజపరంగా అందించే సహాయం చేస్తూ ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు. ఆదివారం స్థానిక గాయత్రి ఎస్టేట్ లోని సద్గురు దత్త పాలి క్లినిక్ లో నిరుపేద మహిళలకు ఆయన చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం వృద్ధులు ఆర్థిక, మానసిక,ఆరోగ్యం ఒడిదుడుకులకు లోనై ఆదరణ కు దూరమై జీవితాలను గడుపుతున్నారన్నారు.దేశంలో 2007 లో తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం వచ్చిందని, వృద్ధుల సంక్షేమం, భద్రత కోసమే పటిష్ట చట్టాలను దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం నేటి తరానికి ఉందన్నారు. సమాజంలో అక్కడక్కడ వృద్ధులకు ఆర్థిక మానసిక , ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టుతున్నాయన్నారు.వృద్ధుల పట్ల ప్రేమ ఆప్యాయతలు కొరవడుతున్నాయని,ఇప్పటికైనా నేటి తరం మేల్కొని వృద్ధులని ఆదరిస్తూ పూజించాలన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర - చిప్పగిరి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు జూలై మాసం 4 లోపల మద్దికేర ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో విద్యార్థి విద్యార్థినీలు పేర్లు నమోదు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.సవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 7,8,9 తరగతులకు గాను ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు జూలై మాసం 7న 10 గంటలు నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థినిలు జూలై నెల 4 లోపల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వవైభమే లక్ష్యం

విశాలాంధ్ర - చిప్పగిరి: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడమే

లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అనంతపురం పర్యటన లో భాగంగా అనంతపురంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ పూల బుక్కేలతో మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే ధ్యేయంగా కార్యకర్తలతో కలిసి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఆలూరు నియోజకవర్గం లోని పరిస్థితులపై కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మరియు ఏఐసీసీ కార్యదర్శి మనియప్పన్, ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ తో కాంగ్రెస్ పార్టీ బలోపేతం పై చర్చించారు. ఆలూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి పూర్వభోయోగం తెచ్చేందుకు ఇతరుల నాయకులను పార్టీలో చేర్పులపై క్లుప్తంగా వివరించామన్నారు . కార్యక్రమంలో చిప్పగిరి కరెంటు గోవిందు, వినోద్ కుమార్, కాజీ పురం రాంబాబు, రాజేష్ , మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నిందితులకు శిక్ష పడేలా చర్యలుండాలి

విశాలాంధ్ర - కర్నూలు: రౌడీ షీటర్ లు,పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని కర్నూలు రేంజ్ డిఐజి ఎస్ సిందిల్ కుమార్ అదేసించారు. ఆదివారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయం నుండి కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల ఎస్పీలతో కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రౌడీషీటర్స్, మాదక ద్రవ్యాలు కేసులు , పెండింగ్ ట్రయల్ కేసుల వివరాలు, నిందితుల అరెస్టు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశానిర్దేశం చేశారు .స్వేచ్ఛకు భంగం కలిగేలా ప్రవర్తించే వారి పై పీడీ యాక్టులు, రౌడీ షీట్ ఓపెన్ చేయడం , రౌడీ షీట్ తొలగించడం వంటి వాటి గురించిన వివరాలను జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు.నేరస్తులను పోలీసు కస్టడికి తీసుకున్నప్పుడు విచారణ సమయంలో తీసుకోవలసిన పలు జాగ్రత్తలను డిఐజి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్,నంద్యాల జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి, కడప జిల్లా ఎస్పీ కే.కే.ఎన్.అన్బురాజన్ , అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు డిఎస్పీ లు, సిఐలు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం సాగు సాయం ఇవ్వాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : తెలంగాణ ప్రభుత్వం ఎకరాకు 10,000 రూపాయలు సాగు సాయం ఇస్తున్న తరహాలో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పంపన్న గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న తెలిపారు. అనంతరం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో రైతు ఆత్మహత్యలలో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉందని,వీరిలో అత్యధికులు పేద రైతులు,కౌలు రైతులు ఉన్నారని, రైతుల ఆత్మహత్యలు నివారించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాలని సందర్భంగా వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలో ఆశాస్త్రీయంగా ఉన్నాయని కనీసం మద్దతు ధరలకు కూడా రైతులతో ఉత్పత్తులను నమ్ముకోలేకపోతున్నారని కాబట్టి డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను ప్రభుత్వాలు అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పండించిన పంటకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేసేందుకు ప్రభుత్వాలు చొరవచూపాలని, మరో పక్క ప్రతి సంవత్సరం సాగు ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి కానీ ప్రజలు అందరికి ఆహారం అందిస్తున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వలలో చిత్తశుద్ధి లోపించిందని ,చిన్న మరియు సన్న కారు రైతులు అత్యధికంగా రుణభారం అధికమై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఆత్మహత్యలు నివారించదానికి 2 ఎకరాల వరకు సాగు చేస్తున్న ప్రతి రైతుకు 20వేల రూపాయలు వరకు పెట్టుబడి సాయం రాష్ట్ర ప్రభుత్వాల అందించాలని వారి డిమాండ్ చేశారు. అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగు మందులు ఉపకరణాలను 90 శాతం సబ్సిడీతో అందించి వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు పెంచాలని ఆలోచనను ఉపసంహరించుకోవాలని అదేవిధంగా ఉచిత విద్యుత్ కొనసాగించాలని వారి డిమాండ్ చేశారు. కేరళ తరహ రుణ ఉపశమన చట్టం తెచ్చి 50 సంవత్సరాలు పైబడిన రైతులకు కౌల్ రైతులకు పదివేల రూపాయలు పెన్షన్ అందించాలని కోరుతూ దశల వారి ఉద్యమకార చర్మం ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్,రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు భేటీ చిన్నన్న, కౌలు రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతప్ప, గోనెగండ్ల మండల కార్యదర్శి నాగప్ప, పార్టీ ప్రజా సంఘాల నాయకులు ఉరుకుంద, విజయ్, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం గింజపై సీఎం జగన్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణం మిలిటరీ కాలనీ నందు నివసిస్తున్న సూక్ష్మ కళాకారుడు డాక్టర్ బారికి చంద్రశేఖర మరోసారి తన ప్రతిభాను నిరూపించుకున్నారు. బియ్యపు గింజపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పెయింట్ వేశారు. 2012 నుండి ఎన్నో సూక్ష్మ కళ కనబరుస్తూ..., లింకా వ రల్డ్ రికార్డ్, గిన్నిస్ రికార్డు, గ్లోల్ డెన్ వరల్డ్, ఈలైట్ రికార్డ్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, అంటూ ఎన్నో రికార్డు, తన ప్రతిభ తో స్వచ్ఛభారత్ పై నిర్మిస్తూ దర్శకత్వం వహించిన కేవలం మూడు నిమిషాల నిడివి గల "మై ఇండియా క్లీన్ అండ్ గ్రీన్" షార్ట్ ఫిలిం కి గాను ఇండియన్ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా జాతీయ అవార్డును వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు అలాగే వరల్డ్ రికార్డ్ యూనివర్సిటీ,వియత్నం ద్వారా 2014లో గౌరవ డాక్టర్ అందుకున్నారు. రికార్డులు, అవార్డులు తప్ప ప్రోత్సాహ ఆర్థిక సహాయము అందుకు ఒక పోవడం బాధ వ్యక్తం చేస్తూ మన ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డి గారి పెయింటింగ్ బియ్యపు గింజపై వేసి, వారి ప్రతిభాను గుర్తించి ఆర్థిక ప్రోత్సాహంతో ప్రభుత్వ గుర్తింపు ఇవ్వవలసిందిగా కోరుకుంటున్నానని తెలిపారు.

నేడు మంత్రి రాక

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంసోమవారం దేవనకొండ మండలం లోని చెల్లెల చలిమల, బంటుపల్లి గ్రామాల్లో జరిగే గడపగడపకి మన వైసీపీ ప్రభుత్వం అనే కార్యక్రమానికి హాజరవుతున్నట్లు మండల జడ్పిటిసి కిట్టు, వైసీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున ఆదివారం విలేకరులకు తెలిపారు. గడపగడపకి వైసీపీ ప్రభుత్వం కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తల అభిమానులు హాజరుకావాలని వారు కోరారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయుత

విశాలాంధ్ర-దేవనకొండ : మిత్రుడు పి పురుషోత్తం గత నెల

క్రిందట గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఆ కుటుంబానికి చేయుతనివ్వాలనే ఉద్దేశంతో దేవనకొండకు చెందిన జెడ్పీహైస్కూల్ 94 -95 పదవ తరగతి బ్యాచ్ సంబంధించిన విద్యార్థులు తమ మిత్రుని కుటుంబానికి రూ.ఒక లక్ష ఆర్థిక సహాయం అందించారు.పురుషోత్తం కర్నాటక లోని హోస్పెట్ లో ఫోటో ల్యాబ్‌లో పని చేస్తు కుటుంబాన్ని ఆర్థిక ఒడిదుడుల నడుమ నెట్టుకొస్తున్న తరుణంలో మృతి చెందడం కుటుంబాని కలచివేసింది.ఇబ్బందులో వున్న మిత్రుని కుటుంబాని ఆదుకోవాలని సంకల్పంతో బ్యాచ్‌లోని మిత్రులందరి సహాయంతో రూ.లక్ష ఆర్థిక సహాయం చేసినట్లు విజయభాస్కర్‌గౌడ్,కాకర్ల. శేషాద్రి ,రాజగోపాల్‌గౌడ్,కాంతయ్య,నాగరాజు,పుల్లయ్య లు పురుషోత్తం కుటుంబానికి అందజేయడం జరిగింది.

ఉపాధ్యాయ,ఉద్యోగ,విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ:ఉపాధ్యాయ,ఉద్యోగ,విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఫ్యాప్టో కో ఛైర్మన్ కే. ప్రకాష్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.హృదయరాజు ,హెచ్ .తిమ్మన్న, సురేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ భవనంలో కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ యస్. గోకారి అధ్యక్షతన జిల్లా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కాకి ప్రకాష్ రావు మాట్లడుతూ ప్రభుత్వం సిపిఎస్ స్థానంలో జీపీఎస్ విధానాన్ని బలవంతంగా ఉద్యోగుల పై రుద్దటానికి ప్రయత్నం చేస్తుందని, దీనిని ఫ్యా ప్టో ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదన్నారు. ఫ్యా ప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న మాట్లడుతూ ఎన్ఈపి అమలు చేసి ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను నిర్వీర్యం చేస్తోందన్నారు. అంతకుముందు ఉపాధ్యాయ సంఘాల సభ్యులు రాజ విహార్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఏపిజెఏసి రాష్ట్ర సెక్రెటరీ జనరల్ హృదయ రాజు, యు టి ఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షుడు సురేష్ కుమార్, అయన తన పద్దతి నంద్యాల జిల్లా ఫ్యా ప్టో సెక్రెటరీ జనరల్ సుబ్బన్న, హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నారాయణ, ఏ పి టి ఎఫ్ 257 రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, డి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొట్ల చంద్ర శేఖర,యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, ఏ పి టి ఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి మరియానందం , బి టి ఎ రాష్ట్ర నాయకులు రామ శేషయ్య, బి టి ఎ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ ప్రసంగించారు.

10 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : పాణ్యం నియోజవర్గ పరిధిలో ఉన్న కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామానికి చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లో ఆదివారం చేరిక టిడిపి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారి సమక్షం లో,వెంకటప్ప,రాజు ఆధ్వర్యం లో టిడిపి పార్టీ కండువా కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా పాణ్యం టిడిపి మాజీ శాసనసభరాలు గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయిపోయినప్పటికీ ప్రజలకు నమ్మకం లేక వైకాపా నుంచి టిడిపికి వలస వస్తున్నారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ఆమె తెలిపారు భవిష్యత్తులో టిడిపికి మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రజలు టిడిపి వైపు ముగ్గు చూపుతున్నారు అన్నారు. ఈ రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలు తట్టుకోలేక ప్రజలు జీర్ణించుకోలేక టిడిపి పార్టీ కోసం పాటుపడతామని స్వచ్ఛందంగా పార్టీ కండువాళ్ళు కప్పుకొని పార్టీ కోసం పని చేస్తామని తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారన్నారు రాష్ట్రంలో మరల ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబుని చేయాలని వారు ప్రజలు కోరుకుంటున్నారు .భవిష్యత్తు టిడిపి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామాంజనేయులు,మాజీ ఎంపీపీ మాదేశ్,పెద్దకొట్టల రంగా రెడ్డి,దొడ్డిపాడు,బాషా, పాల్గొన్నారు. పార్టీ లో చేరిన వారు,కురువ మురళి,హోటల్ పద్మ,అనంతయ్య,రాము,ఈశ్వరయ్య,రాజు,టైలర్ మురళి, తెలుగుదేశం పార్టీ చేరడం జరిగింది ఆమె తెలిపారు.

జాతీయ పురస్కార అవార్డు అందజేత

విశాలాంధ్ర - పత్తికొండ : తెలుగు, వెలుగు సాహితీ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన తెలుగు, వెలుగు జాతీయ పురస్కారాల 2023 అవార్డును పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన రాజు అందుకున్నారు.రాజు మాట్లాడుతూ వివిధ కళారంగాలు అంతరించిపోకుండా కలలు, కళాకారులను ప్రోత్సహించాలన్నారు.చెక్కభజన సంఘం ఏర్పాటు చేసుకొని,గ్రామీణ ప్రాంతాలలో చెక్కభజనలు చేస్తున్న నన్ను, తెలుగు వెలుగు సాహితి సేవా సంస్థ వారు గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగు, వెలుగు సాహితీ సేవా సంస్థ చైర్మన్ రాజ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు గౌరీ శంకరాచార్యులు, మహేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా నియామకం

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఉమేష్ పయిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆదోని రోటరీ క్లబ్ 2023-24 కు గానూ ఆదివారం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో జరిగిన డిస్ట్రిక్ గవర్నర్ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఆదోని రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఉమేష్ పయి, కార్యదర్శి నితేష్ గాంధీ, కోశాధికారి వికాస్ భండారి ఎన్నుకోవడం జరిగింది. ముందుగా 2021-22లో ఆదోని రోటరీ క్లబ్ అధ్యక్షులుగా పనిచేసిన జీవన్ సింగ్, సెక్రటరీ పద్మనాభయ్య శెట్టి లకు జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. 2022- 23 అధ్యక్ష కార్యదర్శులుగా పనిచేసిన సోమశేఖర్ రెడ్డి, వినోద్ జైన్ లను కూడా సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన ఉమేష్ పయి మాట్లాడుతూ ఆదోని రోటరీ క్లబ్ సభ్యుల సలహాలు సూచనలు తీసుకొని నియోజకవర్గం లో సేవా కార్యక్రమాలు చేసేలా కృషి చేస్తానని అన్నారు. పేదలకు సేవా కార్యక్రమాలు చేయడమే ఉద్దేశంగా పెట్టుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు సునీల్ రెడ్డి, వీరస్వామి, రాచోటి సుబ్బయ్య, బసవరాజు, షణ్ముఖ దీపక్ గాంధీ, శేషయ్య, శివకుమార్, వీట్ల మురళీధర్, రాజేష్ ,హుస్సేన్ భాష,సాబీర్ భాష తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యమానికి 2023-24 అసిస్టెంట్ గవర్నర్ భారత్ షా, జోనల్ కోఆర్డినేటర్ విజయ్ నాగరాజ్, కైలాషణాథ్ రెడ్డి మరియు ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యుల, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.